REGD. NO. M- 3152

6 - 3 - 53: శుక్రవారం

ESTD: 1930

# జమీన్‌రైతు

THE ZAMIN RYOT. NELLORE.

2 అణాలు

| సంపుటి 25 | మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు<br>సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 10 |
|---|---|---|

## మార్షల్ స్టాలిన్ అస్తమయం

రష్యా అధినేత, ప్రపంచ మహానాయకులలో ఒకరైన మార్షల్ స్టాలిన్ 5 తేది రాత్రి అస్తమించారని తెల్పుటకు విచారిస్తున్నాము. ఆయిదు రోజులుగా పక్షవాతంతో బాధపడుతూ, స్పృహతప్పి పోయివుండి, కడకు గతరాత్రి కనుమూశారు.

# ప్రజాగవర్నరు శ్రీ శ్రీప్రకాశ నెల్లూరు పర్యటన

మద్రాసు గవర్నరు శ్రీ శ్రీప్రకాశ నెల్లూరు జిల్లాలో 2 తేదీనుండి నాలుగురోజుల పాటు పర్యటించారు. వారు మద్రాసునుండి బయలుదేరింది మొదలు, 5 తేది నెల్లూరువదలి పెట్టేవరకు 256 మైళ్లు పర్యటించారు.

ఈదఫా గవర్నరు పేరుముందు హిజ్ ఎక్సలెన్సీ అనే గౌరవచిహ్నం తగిలించబడలేదు. బహుశా దానికి కారణం కూడా వుండేమో! శ్రీప్రకాశ అందరు గవర్నరులాంటి వాడుగాదు. ఈయన ప్రజాగవర్నరు. అందువల్ల మునుపటి గవర్నరులకుండిన దర్పం ఆయ

[illegible]. ఎదరడం పరిపాటి [illegible] కాని శ్రీ ప్రకాశమాత్రం కాలదోవంపట్టిన ఆ పాత సాంప్రదాయానికి స్వస్తి చెప్పి, క్రొత్త విధానాన్ని అనుసరించారు. [illegible]. అందు ఆ క్షణాలో కలిగిన అభిప్రాయాలను [illegible]. అవి కొందరికి నచ్చినాయి. మరికొందరికి నచ్చలేదు.

మరొక విశేషంకూడా. గవర్నరుగారి ప్రోగ్రాము విమానాలమీద జరుగుతుంది. అంటే సభలలో ముందు అనుకొన్న నాలుగు



2 తేది కార్యక్రమానికి బయలుదేరబోయేముందు, పత్రికావిలేకరులను పలుకరించి, వారికెమేరాలకు నిలబడ్డప్పటి దృశ్యం. గవర్నరు ఎడమవైపున వారి కార్యదర్శి హనుమంతు సాంబమూర్తిగారిని చూడవచ్చును.

## వివిధసంస్థల సందర్శనం

వలె కనుపించలా. ఆయనలో దర్పం లేనందు వల్లే పర్యటన ఏర్పాట్లలోకూడా ఆడంబరం చాల తక్కువ కనుపించింది. ముందు అనుకొన్నంతగా అధికార్ల ఆర్భాటాలు లేకపోవడంగానే లేకపోయింది. అన్ని ఏర్పాట్లు, అధికారులే క్లుప్తంగా, సొంపుగా చేశారు.

శ్రీ ప్రకాశ వుపన్యాససరణిలో క్రొత్త సాంప్రదాయాన్ని ప్రవేశపెట్టారు. సాధారణంగా గవర్నర్లు, వారికి సమర్పించే స్వాగత పత్రాలకు, ముందుగానే తమ సమాధానాలు ముక్కలు చదివి వెళ్లడమే యిదివరకటి సాంప్రదాయం కాబట్టి, నిర్ణీతకాలానికిముందే కార్యక్రమాన్ని అనుసరిస్తూవచ్చారు. కాని శ్రీప్రకాశ మాత్రం ఒక్కొక్కసభలో గంటలపర్యంతం కూడా వుపన్యసించారు.

గత పర్యాయంకంటే ఈ దఫా గవర్నరును దర్శించుటకు వీధులవెంబడిచేరిన జనసమూహం చాల ఎక్కువ. బహుశా స్వాతంత్ర్య యోధుడుగా పేరుగాంచిన శ్రీ ప్రకాశ గవర్నరుగా వచ్చుటే దీనికి కారణమై వుంటుంది.

• • •



గవర్నరు ప్రోగ్రెసివ్ యూనియన్‌ను సందర్శించినప్పుడు, అధ్యక్షుడు రేబాల లక్ష్మీనర్సారెడ్డి, కార్యదర్శి పి. వి. రమణారెడ్డిగారలతో శ్రీప్రకాశ. వెనుకవైపు గోపాలరెడ్డిగారువున్నారు.

## ఆంధ్రరాష్ట్రంపై అభిప్రాయాలు

గవర్నరు శ్రీ శ్రీప్రకాశ 2 తేది ఉదయం 10 గంటలకు కారులో మద్రాసునుండి నెల్లూరు చేరారు. వారివెంబడి వారి కార్యదర్శి శ్రీ హనుమంతుసాంబమూర్తి, మిలిటరీ అసిస్టెంటు భగవాన్ దాస్ గారలు, ఇతర పరివారం కూడా వచ్చింది. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు బంగళాలో విడిదియేర్పాటుచేయబడింది. గవర్నరుకు జిల్లాకలెక్టరు పి. వి. చలపతి, డి. యస్. పి. లక్ష్మీనారాయుడు, నెల్లూరు మునిసిపల్ చేర్మన్ ఏ. సి. సుబ్బారెడ్డిగారలు స్వాగత మిచ్చారు. జిల్లా అధికారులను కలెక్టరు గవర్నరుకు పరిచయం చేశారు.

• • •

గవర్నరుగారి కార్యక్రమం పత్రికావిలేఖరులను కలుసుకోవడంతో ప్రారంభమైంది. గవర్నరు కార్యక్రమం పత్రికావిలేఖరులకు తెలియచేయుటుండగా, జిల్లా కలెక్టరు వారిని పూర్తిగా విస్మరించినా, గవర్నరు మాత్రం సంతోషంతో వారిని పలకరించారు. స్టేట్

● గౌరవ అభిప్రాయలో




శ్రీ విజయకుమార్ మెషినరీ అండ్ ఎలెక్ట్రికల్ స్టోర్సు - తెనాలి

### రైతులకు గొప్ప అవకాశము

బావులు లేకుండానే ఫిల్టరు పాయింట్లతో నీరు తోడే అవకాశము.

మావద్ద అన్నిసైజులు ఫిల్టరుపాయింట్లు లభించగలవు.

—: వివరములకు :—

బ్రాంచిఆఫీసు:- W 15/158 బృందావనం - నెల్లూరు

[ తక్కెరుబాపా యూనాదిహాస్టల్ ప్రక్కన ]

# జగద్విఖ్యాతమైన ఒంగోలు పశుజాతి

## సంఖ్యలోగాకుండా శ్రేష్ఠతపట్ల శ్రద్ధవహించాలని వ్యవసాయ శాఖామంత్రి శ్రీ నాగన్నగౌడా సలహా!

ఈ సంవత్సరం నెల్లూరులో వ్యవసాయ, పారిశ్రామిక పశుప్రదర్శనం పెద్దఎత్తున కొలాకాశీయ ఆవరణంలో ఏర్పాటుచేయబడింది. జిల్లా వ్యవసాయసంఘం పూనిక, ఏ. పి. ప్రభుత్వ కృషి, వ్యవసాయ శాఖ అండ ఈ ప్రదర్శన విజయానికి దారితీశాయి.

ప్రదర్శనం ఫిబ్రవరి 28 నుండి మార్చి 2 వ తేదీవరకు, మూడురోజులపాటు జరిగినది.

ప్రదర్శనంలో ట్రాక్టర్లు, ఆయిల్ ఇంజన్లు, పంపుసెట్లు, మొదలైన యంత్రాలు వగైరా వ్యవసాయోపకరణాలెన్నో చూపబడ్డాయి. కస్తూరిదేవి పారిశ్రామిక విద్యాలయంలో తయారయిన వస్తువులు, అలగానిపాడు చేనేత, సంఘాల పాడు కేంద్ర ఖద్దరు, ప్రభుత్వ స్త్రీజనోద్ధరణ శాఖలో ఉత్పత్తి అయిన వస్తువులు ఈ సందర్భంలో ప్రదర్శింపబడ్డాయి. ప్రారంభించి కొద్దికాలమైనా, ఎంతో పురోభివృద్ధి గాంచి, రకరకాల నిరజెల్ల వివిధ రకాల ప్రింటెడ్ గుడ్డలు, అల్లికలు, యితర విలాసవస్తువులను ఉత్పత్తి చేసిన కస్తూరిదేవి పారిశ్రామిక స్టాలు ప్రజల నెంతో ఆకర్షించింది. గిల్డుసర్వీసువారి ఖాదీ స్టాలు, ఎగ్జిబిషనుకే ఒక శోభనిచ్చింది! అందు వల్లే ఎక్కువ రద్దీ గుంజినా బాధపడ్డవారు లేరు!

ఎగ్జిబిషనులో అన్ని పశుజాతులు, వివిధ రకాల కోటకంఠులు, కాయగూర రకాలు ఎన్నో ప్రదర్శింపబడ్డాయి.

28 తేదీ ఉదయం ఎగ్జిబిషన్ను వ్యవసాయ మంత్రి డాక్టరు ఆర్. నాగన్నగౌడగారు ప్రారంభించారు. పార్లమెంటు సభ్యులు, వ్యవసాయ సంఘ ప్రెసిడెంటు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించారు.



మంత్రి డాక్టర్ నాగన్నగౌడ

తెలుగువద్ది పరభాషలో మాట్లాడేటందుకన్నా, స్వభాషలో తన అభిప్రాయాలు వ్యక్తం చేయుటకు పూనుకోడం ప్రశంసనీయంగదా!

మంత్రిగారు తాను నెల్లూరుకు రావడం ఇదే ప్రథమమైనా నెల్లూరుపేరు తనకు చిరపరిచితమని, నెల్లూరు తెగ గోడలు తమ జిల్లాయైన బళ్ళారిలో ఎక్కువ ఉపయోగిస్తారని, మన దేశంలోనేగాక, దక్షిణ అమెరికా, ఫిలిప్పైన్స్, జావా మొదలగు విదేశాలలో వీటికి మంచి గిరాకీవుందని, ఆదేశాలలో నెల్లూరుపేరు ప్రసిద్ధి కెక్కివుందని, వీటిని అభివృద్ధిచేస్తే జిల్లావారికి లాభకరమేగాక, దేశానికి ఉపయోగకరమైనదని, కాని యిప్పుడు వాటి సంఖ్యం క్షీణించిపోయిందని, అన్నిదేశాలకంటే మన దేశంలో పాలపరిమితి చాల తక్కువని, నిరుపయోగమైన పశువులను పోషించవలసివుండుటవల్ల పశుగ్రాసానికి కఱవు ఏర్పడడంవల్ల మరేమి ఫలితంలేదని, యిలాటి పని యింక చేయకుండా, మంచివాటిని పెంపకంచేసుకోడం అలవరచు

గావించుటకు రాష్ట్రంలో అనియమలాను, తిరుపతి, నరసరావుపేట, ఒంగోలులలో కేంద్రాలున్నాయని, నెల్లూరు ఒంగోలు భూములు ఒకటేగాబట్టి, ఒంగోలు పరిశోధనకేంద్రం నెల్లూరుకుకూడా ఉపకరించగలదని మంత్రిగారు చెప్పారు.

పంపుసెట్ల విషయంచెప్తూ, 1951-52 అంతానికి 20,000 పంపుసెట్లు ఎలక్ట్రిసిటీతో ఇవ్వబడ్డాయని, ధనాభావంవల్ల అనుకొంటే కిస్తుగట్టి సరఫరాచేయుటకు వీలులేదని, ఏదైనా అవసరమైనవారు వ్యవసాయశాఖనుండి ఎలక్ట్రిసిటీశాఖకు దరఖాస్తులు పెట్టుకుంటే వాటినిగూర్చి ఆలోచించగలమని వ్యవసాయ మంత్రి సలహాయిచ్చారు.

ధర చాలహెచ్చుగానైనందున ఫిల్టర్ పాయింట్ల సరఫరా విషయం ఆలోచించలేదని మంత్రి తెలియచేశారు.

అప్పులు తీసుకున్న రైతులు సక్రమంగా చెల్లించడంలేదని, ప్రభుత్వ ఆర్థికపరిస్థితికూడా పరిమితమనే విషయం ప్రజలు గుర్తించాలని, అప్పులుతీసుకునే రైతులు సక్రమంగా చెల్లించకుంటే యితరులకు సహాయపడుటకు అవకాశముండదని మంత్రి హెచ్చరించాడు!

సహాయ వ్యవసాయ ఇంజనీరు నియామకం విషయంగూడా ఆర్థికలోపంవల్ల నెరవేర్చలేకున్నారు.

ట్రైబ్యునల్లను కన్నుమండి తొలగించే విషయం ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్న

దని సమాధానం చెప్పారు.

కొలాకొరకు ట్రాక్టరు, బుల్‌డోజరు యివ్వలేమని, ఏదైనా అవసరమైతే కొంత ఋణ

● కొరకు 6 వ పేజీలో

# నెల్లూరులో బ్రహ్మాండంగా జరిగిన వ్యవసాయప్రదర్శనం

ఉపాధ్యక్షులు శ్రీ కంగల్లు కోదండరామ రెడ్డిగారు మంత్రికి స్వాగతపత్రాన్ని సమర్పించారు. అందులో కేవలం ఆహారధాన్యముల ఉత్పత్తిమీదనే ఆధారపడివున్న జిల్లాకు, ఆ వాతావరణ జలభూసారానుగుణ్యముగ తిండి దినుసులు అభివృద్ధిచేయుటకు, రెండవ పంటకు కూడా అవకాశమిచ్చు విజ్ఞానమును రైతుల కందించుటకు ఒక పరిశోధనా కేంద్రమును స్థాపించవలెనని, వ్యవసాయ పనులకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయించవలెనని, ఆయిలు ఇంజన్లు, ఎలక్ట్రిక్ మోటార్లు వగైరాలు విరివిగా దొరుకునట్లు ఏర్పాట్లుచేయాలని, జిల్లా వ్యవసాయ ఇంజనీరింగ్ శాఖకు ప్రత్యేకముగ అసిస్టెంటు అగ్రికల్చరల్ యింజనీరును నియమించాలని, ట్రైబ్యునల్లను పన్ను చేయకూడదని, ప్రతి తాలూకాకు ఒక ట్రాక్టరు ఒకబుల్డోజరు సరఫరా చేయాలని, కమ్యూనిటీ ప్రాజెక్టుల విధానం క్రింద నెల్లూరుజిల్లానుకూడా చేర్చాలని, జిల్లా జాతీయ సంపత్తి వర్ధిల్లచేయుటకు ప్రభుత్వం పూనుకోవాలనికోరారు.

తర్వాత మంత్రిగారు తెలుగులో ఉపన్యసించారు. అది వచ్చీరాని తెలుగే అయినా,

కోవాలని సలహాయిచ్చారు.

వ్యవసాయసంఘమిచ్చిన విజ్ఞప్తిలోని వరి హాగు పరిశోధనాలయాన్నిగూర్చి ప్రస్తావిస్తూ, యిప్పుడు బుచ్చిరెడ్డిపాలెంలోవుండే వరి పరిశోధన కేంద్రంక్రింద 14 ఎకరాలుమాత్రం వుండగా, 1949 లో దీనిని శాశ్వతోపయుక్త మార్పు భారీగా నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచించినాగాని ధనాభావంవల్ల విరమించుకోవలసివచ్చిందని, 1937 లో నియమింపబడ్డ కమిటీలు సూచనా నెల్లూరుజిల్లాలో యిప్పుడున్న దానిస్థానంలో మరోచోట విశాలమైన క్షేత్రంలో రెండవపంట, మధ్యకాలపురకాల విషయంలో పరిశోధనకు ఒకకేంద్రాన్ని స్థాపించవలసిందిగా సూచించిందని, వారి సూచనను అంగీకరించినాకూడా, ధనాభావంవల్ల దానిని ప్రభుత్వం అమలుజరుపలేకపోయిందని, కాని ఈవిషయంలో నాగ్దానబుని గావించలేకపోయినా ప్రభుత్వ ఆర్థికస్థితి చక్కబడినప్పుడు ఈ విషయమై ప్రభుత్వం ఆలోచించగలదని మంత్రిగారు ఉద్ఘాటించారు. ఎక్కువమంది ప్రజలకు ఆధారమైంది రాగి, జొన్న అని, వీటిని అభివృద్ధిచేయుటకుగూర్చి పరిశోధన

# కస్తూరిదేవి ఇండస్ట్రియల్ స్కూలు

కె. రామయ్యగారి తల్లి కర్మాంతర్యం నాడు పై స్కూలుకు అమెపేర నొక బీరువాను సమర్పించుట-

నెల్లూరు రామా ఎలక్ట్రికల్ కంపెని ప్రొప్రయిటరు శ్రీ కె. రామయ్యగారు తన తల్లి గోవిందమ్మగారు చనిపోయిన సందర్భమున ఆమె జ్ఞాపకార్థం 20-2-53 తేదీ జరిగిన కర్మనాడు ఒక వల్ల కొయ్య బీరువను ధర్మముగానొసగినందులకు రామయ్యగారికి మా హృదయపూర్వక వందనములు.

శుభకార్యములలోనేగాక అశుభకార్యములందుకూడా పెద్దవారి జ్ఞాపకార్థం దానధర్మములుచేయు పద్ధతిని ప్రవేశపెట్టినందుకు ప్రశంసాపాత్రులు.

## అప్పల అంజనేయులు గారి ధర్మం

*

సకల వర్తకులు శ్రీ అప్పల అంజనేయులుగారు పై యిండస్ట్రియల్ స్కూలుకు రూ 60 లు విలువచేయగల ఒకబీరువను ధర్మముగానిచ్చి పాటుపడినందులకు వారికి మా కృతజ్ఞతాపూర్వక వందనములు.

ఇట్లు,
పాణకా కనకమ్మ,
అధ్యక్షురాలు


విశాలాంధ్రలో 5-వ వారం విజయవంతంగా ప్రదర్శింపబడుచున్నది




నెల్లూరు మణిటాకీస్‌లో చూడండి

# గవర్నరు శ్రీప్రకాశ సంచారం: షావైరు సందర్శనం

(మొదటి పేజి తరువాయి)

స్వీకరించారు. వారి విజిటర్సు పుస్తకంలో [illegible] విశేషాలను వ్రాయటానికి వచ్చి [illegible] పరిచయం చేసుకొని 'ఇండియా తెలుగు నాయకులేనా?' అని ప్రశ్నించారు. అప్పుడు సమాధానం చెప్పిన తర్వాత, 'హిందూపత్రిక విలేఖరి కూడా ఆంధ్రుడేనా?' అని వ్యంగ్యంగా అడుగుతూ 'అట్లా అయితే దానికి "క్షేమిస్తారేమో"' అన్నారు ఆశ్చర్యంగా!

• • •

గవర్నరు కొండమీదనుంచి దిగి, బాపూజీ విగ్రహం ఎక్కి బంగళాకుండి బయలుదేరారు. సంతపేట, ట్రంకురోడ్డుగుండా టవున్‌హాలు చేరుకున్నారు. ఈ ఊరేగింపు [illegible]



దారి కిరుప్రక్కలా నిలబడిన ప్రజలు బారులుదీరి గవర్నరును దర్శనం చేసుకున్నారు. మార్గంలో మునిసిపల్ వైస్‌ఛైర్మన్ సౌదాగర్ మహబూబ్ ఖాన్, క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ తరపున అధ్యక్షుడు కారపాటి వెంకటరమణయ్య, ఇనుము కొయ్య వ్యాపారస్తుల తరపున శ్రీ పరమూరు సుబ్రహ్మణ్యం, మోటార్ లేబర్ యూనియన్ తరపున పి. వి. నరసింహారావుగారలు గవర్నరుకు పుష్పమాలలువేసి సత్కరించారు.

• • •

టవున్‌హాలులో రిజర్వు పోలీస్ అభివందనాన్ని స్వీకరించినతర్వాత, జిల్లాబోర్డు ప్రెసిడెంటు చెంచులామారాయుడు, చైర్మన్ వి. సి. సుబ్బారెడ్డిగారలు గవర్నరుగారికి స్వాగతం చెప్పి లోపలికి తీసుకుపోయారు.

ముందు కౌన్సిల్ స్వాగతపత్రాన్ని చైర్మన్ చదివి వినిపించారు. అందులో మంచి నీటి సరఫరా, అండర్‌గ్రౌండు డ్రైనేజీ, లైటింగు, గవర్నమెంటు హాస్పిటలు, టి. బి. హాస్పిటలు వగైరా విషయాలలో కావలసిన అభివృద్ధిని గూర్చి వివరించారు. స్థానిక స్థల [illegible] ప్రభుత్వ శాసనాల [illegible] గవర్నరుగారి దృష్టికి తెస్తూ, వారి [illegible] తెలియజేశారు.

జిల్లాబోర్డు స్వాగతపత్రాన్ని అధ్యక్షుడు [illegible] నాయుడుగారు సమర్పించారు. అందులో జిల్లాబోర్డు ఆర్థికస్థితిని వివరించారు.

గవర్నరుగారు సమాధానం చెబుతూ, డ్రైనేజి, ఎలక్ట్రిసిటీ విషయాల్లో ప్రభుత్వంతో ఆలోచించగలనని, హాస్పిటల్ అభివృద్ధికి సంబంధించినంతవరకు, గవర్నమెంటు పై ఆశ లేమీ లేదని, తిరిగా అవసరం మునిసిపల్ కౌన్సిల్ ప్రభుత్వానికి వ్రాస్తే తాను తప్పక సహాయపడగలనని శ్రీప్రకాశ చెప్పారు.

'పట్టణం సుందరంగా, శుభ్రంగా వుంది. ఆంధ్రరాజధానిని నిర్ణయించడంలో నాకు అధికారముంటే, నా సీటు నెల్లూరికే యిస్తాను' అన్నారు శ్రీ ప్రకాశగారు.

ఆంధ్రరాష్ట్రం విషయం ప్రస్తావిస్తూ,

★

గవర్నరు షావైరుకు వెళ్ళినప్పటి దృశ్యం. శ్రీ వెంకటసుబ్బయ్య నాయుడు, వెంకటేశ్వరరావుగారలు గవర్నరుతోగూడా వున్నారు. డా. రఘరామయ్య ఏదో వివరిస్తున్నాడు.

★



★

శ్రీ కస్తూరిదేవి విద్యాలయాన్ని విజిట్ చేసినప్పుడు అధ్యక్షులు శ్రీ తిక్కవరపు రామిరెడ్డి ప్రభృతులు ఆయనకు స్వాగత మిచ్చారు. కెమెరాకు వెనుకగా వుండేది శ్రీమతి కనకమ్మగారు

★

రాష్ట్రం త్వరలో ఏర్పడబోతున్నదని, ఆంధ్రులు దానిని సమర్థతతో నిర్వహించుకు పోగలరని తాను ఆశిస్తున్నానని, కాని దానిపట్ల అంత ఎక్కువ ఆశలు పెట్టుకోడం తగదని, 'బిడ్డ పుట్టేముందు తల్లిదండ్రులు గంపెడాశతో వుంటారుగాని, పుట్టేబిడ్డ వారి ఆశలకనుగుణంగా వుంటుందా?' అని శ్రీ ప్రకాశ ప్రశ్నించారు.

అంటే ఆంధ్రరాష్ట్రం ఆంధ్రులాశించే స్వరూపంలో వుండదని, వారికి కొంత ఆశాభంగాన్ని కలిగించేదిగా వుంటుందని శ్రీ ప్రకాశ వుపన్యాస ధోరణినిబట్టి మనం వూహించుకో వలసివుంటుందన్నమాట!

• • •

తర్వాత గవర్నరు వ్యవసాయ, పారిశ్రామిక, కళాప్రదర్శనలో బహుమతులు పంచుటకు పోయారు.

ముందు ఎగ్జిబిషన్‌లోని స్టాళ్ళు అన్నిటిని తిరిగి పరిశీలించారు. సెంట్ పీటర్సు హైస్కూలు స్టాలులో విద్యార్థులచే ముద్రింపబడ్డ ఒక కొయ్యచెక్కిన [illegible] సి. వి. ఎల్. నరసింహారావు గవర్నరుగారికి బహూకరించారు. అట్లానే 'ఇండెక్స్ సిరా' సీసాను ఒకదానిని సూడా దాని వుత్పత్తిదారు గవర్నరు కిచ్చారు. వెంకటాద్రి అండ్ కో స్టాలులో గవర్నరు 'డిస్కవరీ ఆఫ్ ఇండియా', 'మాడ్రన్ సైన్స్' అను రెండు పుస్తకాలను కొన్నారు.

వాటితోపాటు కంపెనీవారు గవర్నరుగారికి కొంతరకాల [illegible] ప్రజెంట్ చేశారు.

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఆహ్వాన సంఘాధ్యక్షులుగా వుపన్యసిస్తూ, అధికోత్పత్తికి మించిన దేశభక్తి మరొకటి లేదని, జిల్లాలో మాగాణికింద వున్న విస్తీర్ణం చాల తక్కువని, వాటికి పెన్న ప్రవాహం తప్ప నీరు అందడంలేదని, గంగ తీరనివాసిగా, వ్యవసాయదారుగా నీటియొక్క అవసరాన్ని గూర్చి ప్రభుత్వానికి బాగ తెలుసునని చెప్పి, వారిని బహుమతులు పంచిపెట్టవలసిందిగా కోరుతూ గోపాలరెడ్డిగారు వుపన్యాసం విరమించారు.

గవర్నరుగారు బహుమతులను పంచిపెడుతూ వుపన్యసించారు. ఎగ్జిబిషన్‌లో స్టాల్సున్న వాటికంటే, బహుమతులకే ఎక్కువ వున్నాయని వ్యంగ్యంగా అన్నారు. జిల్లా [illegible] శ్రేష్టమైన పశుసంతతికి ప్రసిద్ధికెక్కిందని ప్రశంసించారు. ఆంధ్రరాష్ట్ర నిర్మాణ సందర్భంలో ప్రజల వుత్సాహాన్ని కనుపరచడం సహజమని, రాబోయే రాష్ట్రం స్వయం సమృద్ధంగా, ఉజ్వలంగా వుండగలదని ఆశిస్తున్నానన్నారు.

తాను వ్యవసాయదారుణ్ణని గోపాలరెడ్డిగారు చెప్పినమాటను ప్రస్తావిస్తూ, ఆ అదృష్టం తనకు కలుగలేదని, తాను జమీందార్ల వర్గానికి చెందిన వాణ్ణని, అందువల్లనే తన ఎస్టేట్లను ప్రభుత్వం

కొరవ 4 వ పేజీలో

## నెల్లూరు వ్యవసాయ ప్రదర్శనంలో మంత్రి నాగన్నగౌడ



ఎగ్జిబిషన్ను ప్రారంభించి వస్తున్న వ్యవసాయమంత్రి డాక్టర్ నాగన్నగౌడ, [illegible] శ్రీ గోపాలరెడ్డి, రామచంద్రారెడ్డి, వి. సి., వంగల్లు కోదండరామిరెడ్డి ప్రభృతులుగూడా కలరు.



ఎగ్జిబిషన్‌లోని శ్రీ కస్తూరిదేవి పారిశ్రామిక విద్యాలయ స్టాలునుచూచి తిరిగివస్తున్న వ్యవసాయమంత్రి. కనకమ్మ, వి. సి., రామచంద్రారెడ్డి ప్రభృతులనుగూడా యీ చిత్రంలో చూడవచ్చు.

Edited Printed and Published by N. Sree Ramamurthy, at the Zamin Ryot Power Press, 170 Thipparajuvari St. Nellore.